Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక


APTEL:2024/86143


Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 154 | Saturday : 31.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :154 | శనివారం : 31.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

# జిల్లాల పేర్లు మార్పు?




కడప కో రూల్..
విజయవాడ కో రూలా!

వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది.

గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు

కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు

కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

జిల్లాల పేర్ల వ్యవహారంలో వైసీపీ హయంలో జరిగిన పొరపాట్లే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా జిల్లాల విభజన, వాటి పేర్లను నిర్ణయిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు. వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. చారిత్రక నేపథ్యం, పురాతన వారసత్వం, స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాజకీయ కారణాలతో జిల్లాల విభజన ఎడాపెడా చే సేశారు.ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అప్పట్లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు. కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.ఈ క్రమంలో జిల్లాలు, స్థానిక మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు ఉన్న అనుబంధాలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంటు నియోజక వర్గాలు వేర్వేరుగా ఉన్నా ఉమ్మడి జిల్లాలకు మాత్రం ఐదారు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చాయి. జిల్లాల సరిహద్దుల విభజనలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. - మిగతా3లో



## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి
- పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి
- పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి
- ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది.

## పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం

- సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేం
- సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని..
- సీఐఐ వార్షిక సమ్మేళనంలో సీఎం చంద్రబాబు
- పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయి
- మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం
- "ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి
- అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. - మిగతా3లో



## బడే మియా మాటలకు చోటే మియా వత్తాసు

- కాంగ్రెస్ నేతలు.. దేశ సైనికుల పోరాటాలను తక్కువ చేసేలా మాట్లాడటం బాధాకరమన్నారు.
- దేశ భద్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారు
- దేశ ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలి
- రేవంత్ మన పాకిస్తాన్ అని మాట్లాడారు.
- కాంగ్రెస్ హయంలో వందల ఉగ్రవాద కార్యక్రమాలు జరిగాయి
- దేశంలో ఎన్నో వరుస పేలుళ్లు జరిగాయి.
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




## భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది
- మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం
- ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది

## బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన

- బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి.
- మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు
- కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది.
- సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశం
- న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మంచిర్యాల**

జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు - మిగతా3లో

## బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

- సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయి
- బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది
- భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లే
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం
- మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి
- హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# మీడియ ఫెడరేషన్ ను జయప్రదం చేయండి

## మీడియా ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి ముని చంద్రరెడ్డి



**తిరుపతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జూన్ నెలలో జరుగబోవు అన్నమయ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతో పిలేరులో శుక్రవారం కొంతమంది విలేఖర్లను కలిసి మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి. ఈ సందర్భంగా ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం యూనియన్ పని చేస్తున్నదని, జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినాతమ యూనియన్ ముందుంటుందని, జూన్ నెలలో జరగబోవు అన్నమయ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఏంఏఫ్ రాష్ట్ర నాయకులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివమూర్తి, తిరుపాల్, సంయుక్త కార్యదర్శి మునిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కడప-మహానాడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో

## దారి తప్పి కనబడకుండా పోయిన తెదేపా కార్యకర్త



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే,30:** కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీకి చెందిన సింగస ముద్ర గ్రామ నివాసి సుబ్బన్న అలియాస్ (తిప్పన్న)కడప నడిబొడ్డున జరిగిన మహానాడుకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో దారి తెలియక మిస్సయ్యారు.ఇతనిని చివరి సారిగా మహానాడులోనే చూసినట్టు సమాచారం ఆయన ఆచూకి తెలిసినవారు లేదా ఎక్కడైనా చూశారనిపించిన వారు, దయచేసి వెంటనే కిందినంబర్లకు సంప్రదించగలరు. 1.మునస్వామి 9676224044, 2.కృష్ణ, 2. 91773 74245,3. గిరిదాసు 9390046211

# పంట పొలాలపై గజరాజుల దాడులు



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:** పంట పొలాలపై గజరాజులు దాడులు చేసి రైతులకు తీరని నష్టం కలిగించాయి, మండలంలోని మధురమల అటవీ శివారు ప్రాంతంలో గల పొలాల్లోకి బుధవారం రాత్రి దాదాపు 13 ఏనుగులు చొరపడ్డాయి. బాల సముద్రం రమణకు చెందిన మామిడి తోటలోని చెట్లను కాయలను ధ్వంసం చేశాయి. అంతేకాకుండా మాదిరాజు వెంకటరమణ రాజు పలువురి రైతులకు చెందిన మామిడి తోటలు పరికరాలు ధ్వంసం చేశాయి, 13 ఏనుగులు మోదరిమల అడవి ప్రాంతంలోని సంచరిస్తున్నాయి. దీంతో రైతులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇప్పటివరకు ఏనుగుల దాడుల్లో లక్షల రూపాయలు పోగొట్టుకున్నామని పంటలు చేతికంది సమయంలో గజరాజులు ధ్వంసం చేస్తున్నాయని వారు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఏనుగుల పారి నుంచి రక్షించాలని రైతుల కోరుతున్నారు.

# యోగ ఆంధ్ర అవగాహన ర్యాలీ




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 31**

శ్రీకాళహస్తి శుక్రవారం యోగ ఆంధ్ర ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. డి.ఎస్.పి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో నాలుగుమాడా వీధుల్లో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించా రు.ఈ సంధర్భంగా డి.ఎస్.పి నరసింహ మూర్తి మాట్లాడుతూ యోగాపైన యోగా వలన కలిగే ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వేసవిబడిని సందర్శించిన డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా.






**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్‌లో గల మార్గదర్శి విద్యానికతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న 27వ సం.రం ఉచిత వేసవి బడిని శ్రీసత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా శుక్రవారం సందర్శించారు. ఆయనతో పాటు హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డి నేటర్ యం.ఇ.కిఫాయతుల్లా హాజరయ్యారు. ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవిబడి విద్యార్థుల నుద్దేశించివారు ప్రసంగించారు. 27 సం.రాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉచిత వేసవి బడులను నిర్వహించి పేద విద్యార్థులకు నిస్వార్థ సేవలందిస్తున్న కె.సాయికళ మాళప్ప దంపతులను అభినందించారు.విద్యార్థులు క్రమశిక్షణ పాటించి విద్యలో రాణించాలని పేర్కొన్నారు. తల్లి దండ్రులను,గురువులను, సమా జాన్ని గౌరవించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకో ఆర్డినేటర్ యం.ఇ.కిఫా యతుల్లా మాట్లాడుతూ చదువువిషయంలో అంతరాత్మను కూడా నమ్మకుండా పట్టుదలతో చదివి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు తెలియచెప్పారు. ఈ శుభసందర్భంగా డిసిసి అధ్యక్షులను, కో ఆర్డినేటర్‌లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఇనాయతుల్లా విద్యార్థులకు రాత పుస్తకాలను తీసుకొచ్చి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదుపరి స్థానిక అంబేద్కర్ విగ్రహం సమీపాన అపోలో మెడికల్ షాపు ముందర పండ్లువ్యాపారం చేస్తున్న నూర్ మహమ్మద్ తన తండ్రి మహబూబ్ సాబ్,తమ్ముడు బాబా ఫక్రొద్దిన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు గురువారం, శుక్రవారం రెండు రోజులు మామిడి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, కె.సాయికళ, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు యం.సి. గంగాధర్, ఉపాధ్యాయులు బి.యస్.కుమారి, మమత, శిరి, సాయి అరవింద్ విధ్యార్థులు తది తరులు పాల్గోన్నారు.

## బెంగళూరుకు త్వరలో మరో రెండు క్రొత్త బస్సు సర్వీసులు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీడిపో నుంచి బెంగళూరుకు త్వరలో మరో రెండు క్రొత్త బస్సు సర్వీసులు నడపను న్నట్లు అన్నమయ్య జిల్లా ప్రజా రవాణాధి కారి రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు పీలేరు ఆర్టీసీ బస్టాండు నుంచి యలహంక మార్గంలో బెంగళూరుకు ఓ బస్సు బయలుదేరి వెళుతుందని, తిరిగి అది ఉదయం 10 గంటలకు మెజిస్టిక్ నుంచి బయలుదేరి అదే మార్గంలో పీలేరు కుచేరుకుంటుంద ని అన్నారు.సాయంత్రం 6 గంటల బయలుదేరి రాత్రి చేరుకుంటుందన్నా సర్వఅందిన వెంటనేజరుగుతు చెప్పారు. 550లు చెల్లిస్ ఓఆర్ సాధనలో అన్న ఉందని, ఎక్కువ ఆదాయం స్థానాల్లో రవాణా సంస్థ ఉద్యోగులు కృషిచే ఉంద న్నారు. మే నె నాటికి నెలవారి వెలుగు బ నడపడానికి రోజువారీ రూ.27,000లు ఖర్చు వస్తుండగా,ఒక్కో పల్ బస్సు ద్వారా రోజ రూ.18,000 మాత్రమే ఆదాయం వస్త. అదే ఎక్స్ప్రెస్ సర్వీసుకు రోజువారి ఖర్చు రూ. 24,000 కాగా దాని పై రూ.25,000లు ఆదాయం వస్తోంద న్నారు.సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ట్లు డిపిటిఓ తెలియజేశారు. అనంతరం ఆయన బస్సుల కండిషన్ ను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నిర్మల,సీఐ సుబ్బమ్మ,ఎంఎఫ్ హరినాథ రెడ్డి,గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్..

## వివరాలు వెల్లడించిన డిఎస్పి ప్రభాకర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** పలమనేరునియోజకవర్గం పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ డేగల ప్రభాకర్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లా డారు.గంగవరం కొత్తపల్లి గ్రామానికి చెంది న రాజేంద్ర విశాఖ నుండి నాలుగు కేజీల గంజాయిని రాజుఅనే వ్యక్తి వద్ద కొనుక్కొని మోహన్, మంజునాథ్, కిషోర్, కుమార్ వీరందరితో కలిసి అమ్ముతూపట్టుబడ్డారు వీరి వద్దనుండి 40 వేల విలువ చేసే సుమారు నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ మధ్య తరచూ గంజాయి కేసులు పట్టు బడడంతో వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాము అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్సై స్వర్ణ తేజ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమర్‌ను కలసిన డిసిసిబి చైర్మన్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని చిత్తూరుజిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి మర్యాద పూర్వకంగాకలసి సన్మానించారు. డిసిసిబీ చైర్మన్‌గా నియమితులు కావడంతో ఆయన సీఈవో సి.శంకర్ బాబుతో కలసి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డిని కలసి ధన్యవాదాలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది,గంగిరెడ్డి యువశేఖర్, హరిప్రసాద్, టీడీపీ పార్లమెంటరి యువత సెక్రటరీ డిల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కు డీలర్ల సన్మానం, పలమనేరుపట్టణ రేషన్ డీలర్లు పలమ నేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలసి సన్మానించారు. ఎండి యు, (మొబైల్ డిస్పెన్సరి యూనిట్)వాహనాలను తొలగించి రేషన్ సరుకుల పంపిణిని డీలర్లుచేపట్టేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని హర్షిస్తూఎమ్మెల్యేను కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్త కుండా ప్రభుత్వం డీలర్లపై నమ్మకానికి అనుగుణంగా పారదర్శకంగా నిత్యావ సరల పంపిణి చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్య క్రమంలో డీలర్ల సంఘనాయకులు నరేంద్ర కుమార్,ముని కృష్ణయ్య, సనాఉల్లా, జుబేర్, జిలాని, రాజేష్ తదితరులున్నారు.

# గుండెపోటుతో వ్యవసాయ కూలీ మృతి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:**



గుండెపోటుతో వ్యవసాయకూలీ మృతి చెందిన, సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది. పంచాయతీ కేంద్రం ఆమిని గుంట గ్రామానికి చెందిన మురళి 48 వ్యవ సాయ కూలీల జీవిస్తున్నాడు, ఈ క్రమంలో శుక్రవారం ఉదయాన్నే ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లి ఆసుపత్రి కి తరలించారు. అక్కడికి వెళ్లేలోపే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పోషకుడు మరణిం చడంతో వీధిన పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అధికారులకు సూచించారు. పలమనేరు పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ, మున్సిపల్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల అంశంపై అధికారు లను అడిగి తెలుసుకున్నారు. గంటావూరు కాలనిలో గుర్తించిన ఇంటి స్థలాల అంశంపై వివరాలు అడిగి తెలుసుకుని త్వరలో అర్హులైన పేదలను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని తహసీల్దార్ ఇన్బనాథన్ ను ఆదేశించారు. ఇక పట్టణంలోని మదన పల్లి రోడ్డులో డివైడర్ ఏర్పాటుతో పాటు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరైన విద్యుత్ దీపాల ఏర్పాటు పై కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్థంభాలతో పాటు మెటీరియల్ సిద్ధంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారని కమిషనర్ వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎన్.హెచ్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వెంటనే డివైడర్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్థంబాలు ఏర్పాటయ్యేలా మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ఆర్టీసీ డిపో నుంచి మార్కెట్ కమిటీ వరకు ఇదే పనులు పెండింగ్ ఉన్నాయని అందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇక పలమనేరులో ఈ మధ్య కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరగడంతో తాగు నీటి సమస్య తీరినట్టేనని కమిషనర్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు కేటీల్ ఫామ్ సమీపంలో ఏర్పాటు చేయదలచిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పనుల పై ఏ ఎంసి సెక్రటరీ వి. సంజీవ్ కుమార్‌తో ఆయన సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో రెవిన్యూ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### చౌడేపల్లి మండలంలో

## తహసిల్దార్ హనుమంతు సుడిగాలి పర్యటన



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:** చౌడేపల్లి మండలంలో మండల తహసిల్దార్ హనుమంతు సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో గల చౌక దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కార్డుదారులకు చౌక దుకాణం వద్ద సౌకర్యాలు పరిశుభ్రత బోర్డులు రికార్డులు వంటివి పరిశీలించారు. ప్రతి చోకదుకాణదారుడు సకాలంలో తూకాలలో మాసాలు లేకుండా కార్డుదారులకు సరుకులు అందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అనంతరం పరికిదొనలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌక దుకాణదారులు పరికిదోన గ్రామస్తులు పాల్గొన్నారు.

### మహానాడుకు వెళ్లి తిరిగి వస్తూ

# టిడిపి కార్యకర్త సతీష్ మృతి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** పరామర్శించిన మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి,తెలుగు దేశం పార్టీ కడపలో చేపట్టిన మహానాడు కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తూ ఓ కార్య కర్తమృతి చెందాడు, సంఘటన స్థలానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివరాల్లోకి వెళితే... చౌడేపల్లి మండలం గడ్డంవారిపల్లి పంచాయతీ బత్తలాపురంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తఅయిన సతీష్ (45)పార్టీ కార్యక్రమాలలో చురుకుగా తిరి గేవాడు, ఈ నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ కడపలో చేపట్టిన మహానాడుకు ఈనెల 29న బస్సులో నాయకులు కార్యకర్తలు కలిసి బయలుదేరి వెళ్ళాడు సాయంత్రం తిరుగు ప్రయాణంలో సోమల కందూరు, మధ్యలో రాగానే సతీష్ కు ఛాతిలో నొప్పి కలిగింది,వెంటనే కుప్పకూలిపోయాడు సహచరులు వెళ్లిచూడగా అప్పటికేమృతి చెందాడు మృతదేహాన్ని సొంత నివాసం బతలాపురం కు చేర్చారు. విషయం తెలు సుకున్న వెంటనే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి గ్రామానికి చేరుకున్నారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ఆదేశాల మేరకు మట్టి ఖర్చులకు మృతుడి కుటుంబానికి తక్షణ సాయం గారూ 10 వేలు అందించారు.మృతుడు సతీష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మని టిడిపి ఇన్చార్జి చల్లాబాబు మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు కుటుం బానికిహామీ ఇచ్చారు.అదేవిధంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తండ్రి దివంగత నేత గువ్వల రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితుడైన అడవి గుర్రప్ప మృతి చెందడంతో ఆయన భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకులు చలో కడప ప్రయాణం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:** గురువారం నాడు జీడి నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ అధేశలతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్. మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి నాయకత్వంలో వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కార్ ర్యాలీతో పసుపు జెండాలు రెపరెపలాడిస్తూ కడప మహానాడుకు వెళుతున్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143
జాతీయ తెలుగు దినపత్రిక



# పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

**మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం**

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం.

1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం




ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు సీఎం చంద్రబాబు.

సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని వెల్లడించారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని, విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని తెలిపారు సీఎం చంద్రబాబు.

అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

## మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ వ్యవహారం..

# తెలంగాణ ప్రభుత్వ కీలక ప్రకటన

**హైదరాబాద్:** మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణల వ్యవహారంపై విచారణ ముగిసిందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ సాక్షితో శుక్రవారం మాట్లాడారు. "మిస్ ఇంగ్లండ్ మ్యాగీపై తెలంగాణ ప్రభుత్వ విచారణ ముగిసింది. అయితే ఆమె విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదు. మిస్ వరల్డ్ నిర్వాహకులు లండన్‌లో కేసు వేశారు. ఆమెపై యూకే ప్రభుత్వమే లీగల్ చర్యలు తీసుకుంటుంది" అని జయేష్ రంజన్ స్పష్టం చేశారు. వ్యక్తిగత, నైతిక కారణాలను చూపుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి నిష్క్రమిస్తూ మిల్లా మ్యాగీ స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఆపై ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ ది సన్‌తో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. "హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా. తెలంగాణపై గౌరవం పెరిగింది. అక్కడి అతిథ్యం బాగుంది. కానీ, మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలు?" అని ఆమె అన్నట్లు సదరు టాబ్లాయిడ్ కథనం ఇచ్చింది. అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. తన తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే ఆమె పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు.. గౌరవం, బ్యూటీ విత్ ఏ పర్పస్ విలువలకు కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారంపై తెలంగాణాలో రాజకీయ దుమారం రేగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించాయి. దీంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.






# బీఆర్ఎస్ మూడు ముక్కలు?

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవిత - ఈ ముగ్గురికీ పార్టీలో సొంత బలగాలున్నాయి. నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొని పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోందిఇటీవలే కవిత రాసిన ఒక లేఖ బహిర్గతం కావడంతో పార్టీలోని విభేదాలు రచ్చకెక్కాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందనే వార్తలు, కథనాలు మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీలో ఈ విభేదాలను నిలువరించడం పార్టీ పెద్దగా కేసీఆర్ కే సాధ్యం. ఆయన చొరవ తీసుకుంటేనే ఈ పరిస్థితికి ముగింపు పడుతుంది. లేదంటే, ఈ అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా ముంచే ప్రమాదం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం. ఈ లేఖ తానే రాశానని కవిత స్వయంగా అంగీకరించడం పార్టీలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తోంది. పార్టీ బలోపేతం కోసమే తాను ఈ లేఖ రాశానని కవిత చెప్పినప్పటికీ, దీనికి మీడియాలో, సోషల్ మీడియాలో లభించినంత విస్తృతమైన చర్చ క్షేత్రస్థాయిలో జరగలేదు. ప్రజలు కూడా ఇదంతా ఒక కుటుంబ డ్రామాగానే ఉందని, కేసీఆర్ జోక్యం చేసుకుంటే అంతా సమిసిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కూడా కవితకు ఆశించిన మద్దతు లభించలేదు. ఈ లేఖ వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయనే అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌లో కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడంపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో 'కవిత సీఎం సీఎం' అంటూ ఆమె అనుచరులు చేసిన నినాదాలను కవిత వారించి ఉంటే, ఆమె కేసీఆర్‌ను ధిక్కరించలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో కలిగి, ఆమెకు కొంత మద్దతు లభించేది. బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆధిపత్య పోరుపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కేటీఆర్ ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడంతో పార్టీలో ఆయనది ప్రత్యేక స్థానం. ఇదే సమయంలో పార్టీలో హరీశ్ రావుకు కూడా కీలక ప్రాధాన్యతే ఉంది. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న హరీశ్ రావుపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. పార్టీలో కుటుంబ సభ్యుల మధ్యే పోరు నడుస్తుండడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. హరీశ్ బలమేంటో, తనయుడి బలహీనత ఏంటో బాగా తెలిసిన కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను ఒక మెట్టు ఎక్కించడానికి, మేనల్లుడు హరీశ్ ను ఒక మెట్టు దించే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు చేశారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధించిన తర్వాత హరీశ్ కి మంత్రి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారు. దీంతో ఆయన సిద్దిపేటకే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఏకపక్షంగా కేటీఆర్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టారు. అప్పుడు కూడా కేటీఆర్ నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధమని హరీశ్ తన విధేయతను ప్రకటించారు. అనంతరం ఇంటా బయట తీవ్ర ఒత్తిడి రావడంతో హరీశ్ కి మంత్రి పదవి ఇచ్చినా... అంతకు ముందు నీటిపారుదల మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్న హరీశ్ కు ఆ శాఖ కాకుండా ఆరోగ్య శాఖ బాధ్యతలు ఇచ్చారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ కు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఇతర ఉప ఎన్నికల్లో ప్రాధాన్యత తగ్గించడంతో అప్పుడు బీఆర్ఎస్ బలహీనపడగా, బీజేపీ బలపడింది. కవిత ఎదురు తిరగడానికి అనేక కారణాలున్నాయి. తనను లిక్కర్ కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేస్తే కేసీఆర్ ఆ పార్టీపై వెనకడుగు వేస్తున్నారనే అభిప్రాయం కవితలో ఏర్పడింది. రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై తేలికపాటి విమర్శలు చేయడం వల్ల పార్టీపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని ఆమె తండ్రికి రాసిన లేఖలో చెప్పడానికి ఇదే ప్రధాన కారణం. రాజకీయంగా బీజేపీ కోసం తనను బలిపశువు చేశారనే ఆగ్రహం ఆమెలో ఉంది. తనను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన పార్టీ తాను జైలు పాలైనా పట్టించుకోలేదనే బాధ కవితలో ఉంది. లిక్కర్ స్కాంలో జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత ఇంటికే పరిమితం అవుతారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తే ఆమె సామాజిక తెలంగాణ నినాదంతో ప్రజల్లోకి వచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర గేయంపై ఆమె తెలంగాణ జాగృతి తరఫున పలు నిరసనలు చేపట్టినా పార్టీ నుండి ఆమెకు మద్దతు లభించలేదు. దీనికి కేసీఆర్, కేటీఆర్ కారణమని భావన ఆమెలో ఏర్పడింది. పార్టీలో ఇంత గందరగోళానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత ఎవరు అనే అనవసర ప్రశ్న రావడమే. పార్టీ రజతోత్సవ సభను కూడా అంతా తానై నడిపించిన కేసీఆర్ పై ఇలాంటి సందేహాలు రావడం పార్టీకి కీడు చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకైనా పార్టీలో ఇలాంటి ప్రశ్నలు మళ్లీ తలెత్తకుండా కేసీఆర్ మౌనం వీడి కచ్చితమైన సందేశాన్ని పార్టీకి ఇస్తే బీఆర్ఎస్ కు అదే శ్రీరామరక్ష.




## బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన

-మొదటిపేజీ తరువాయి

హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టీజీబీకే అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది. అంతేకాకుండా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పార్టీలో పరిణామాలు, తనకు జరిగిన అవమానాల గురించి చెప్పుకొచ్చారు కవిత. గత పదేళ్లుగా క్షోభను అనుభవిస్తున్నానని తెలిపారు. ఆ తరువాత మీడియా ముందుకు వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తావన లేకుండానే ముగించేశారు. మీడియాతో ఆచితూచి మాట్లాడారు ఎమ్మెల్సీ. కేవలం ఆపరేషన్ కగార్ గురించి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను తప్పు బట్టడంతో పాటు నంబాల కేశవరావు వంటి మావోయిస్టు నేతల మృతదేహాలను ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే సరస్వతీ పుష్కరాల్లో స్థానిక ఎంపీ వంశీని అవమానించారని... దీంతో కాంగ్రెస్ పార్టీలో దళిత వ్యతిరేకత బయట పడిందన్నారు. తనను కూడా పుష్కరాలకు ఆహ్వానించలేదని.. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. దళితుడు కాబట్టే డిప్యూటీ సీఎంను యాదాద్రిలో కింద కూర్చొబెట్టారని పేర్కొన్నారు. కేవలం రెండు నిమిషాల్లోనే ఎమ్మెల్సీ కవిత తన మీడియా సమావేశాన్ని ముగించేశారు.

**హాకింగ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో**

## మాట్లాడిన పాఠశాల కరస్పాండెంట్ హాఫీజ్..

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:**



కుప్పం హాకింగ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన పాఠశాల కరస్పాండెంట్ హాఫీజ్..ఆర్ జేడీ, డిఈఓ ఇచ్చిన ఆర్డర్లను హై కోర్టు డిస్మిస్ చేసింది. అధికారాన్నిదుర్విని యోగం చేశారని హై కోర్టు పేర్కొంది. హాకింగ్స్ పాఠశాలలో 8,9,10 తరగతుల అనుమతులను ఎందుకు రద్దు చేశారని డిఈఓ 6 వారాల్లో వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అధికారులు చేసింది తప్పు అని నిరూపించడానికి హైకోర్టుకు వెళ్ళాం. ఈ విషయం ఉద్దేశ పూర్వకంగా చేశారని హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఉంది. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదు. మరో సారి ఇలా పాఠశాల పై కక్ష సాధింపులు చేయకండి. నేను వైసీపీలో ఉన్నాననే కక్షతో, కావాలనే హాకింగ్స్ పాఠశాల పై ఇలాంటి కుట్రకు పాల్పడ్డారు. అని పాఠశాల కరస్పాండెంట్ హాఫీజ్.. మీడియా సమావేశంలో తెలియజేశారు.

## చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోండి

### రైతు వీర రాఘవులు



**గంగాధర నెల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:**

తన అనుభవంలో ఉన్నపొలంలో అక్రమంగా చెట్లునరికి వేశారని ఆవేదనవ్యక్తం చేసిన వీర రాఘవులు.గంగాధర నెల్లూరు మండలం కొండపల్లి సర్వే నంబర్ 345 భూమిలో 40 సంవత్సరాలుగా తన అనుభవంలో ఉన్నభూమిని గతఆరు నెలల ముందు చదును చేసి కొబ్బరి, మామిడి చెట్లనునాటాను. గురువారం తాను మహానాడు కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ తన కుటుంబ సభ్యులు, అను చరులతో కలిసి పొలంలో ఉన్న కొబ్బరి మామిడి చెట్లను అక్రమంగా దౌర్జన్యం చేసి నరికి వేశారని అన్నారు. ఓ రిటైర్డ్ ఆర్మీ జవాన్ కేటాయించిన భూమి కాకుండా పక్కన రైతుల అనుభవంలో ఉన్న పొలాలను కన్నేసి దౌర్జన్యం చేస్తున్నాడని దీనికి రెవిన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ జిల్లా అధికారులకు మీడియా ద్వారా వీర రాఘవులు విన్నవించారు.మామిడి చెట్లు కొబ్బరి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కిషోర వికాసం పై బాలికలకు

## ప్రత్యేక అవగాహన కార్యక్రమం


**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:**



కిశోర వికాసం పై బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. సదుం మండలం బట్టు వారి పల్లి గ్రామ పరిధిలో కిషోర్ వికాసం కార్య క్రమం,ఆర్థిక నిర్వహణ తదితర అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సిడిపిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ మహిళలకు, కిశోర బాలికలకు ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్ విద్య ఆరోగ్యం తదితర అంశాలపై మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రత విషయాలపై అవగాహన కల్పించారు. యోగతో మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏపీఎం హరిప్రసాద్, మహిళా పోలీస్ ఆశీయా, అంగన్వాడి కార్యకర్తలు, సంఘమిత్రలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ ద్వారా మామిడి ఊజీ బుట్టలు పంపిణీ

**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:**




ఉద్యానశాఖ ద్వారా మామిడి ఊజీ బుట్టలు పంపిణికి చేస్తున్నట్లు ఉద్యాన వన శాఖ అధికారిణి. సంతోషి కుమారి తెలిపారు. సోమవారం నుండి చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండ లాలకు సంబందించిన రాయితీ ఊజీ బుట్టలను చౌడేపల్లి ఉద్యాన వన కార్యాలయంలో అందజేస్తామని అన్నారు. ఒక్కొక ఊజీ బుట్ట మరియు 3టాబ్లెట్స్ కలిపి 11/- రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని. ఒక ఎకరానికి 8బుట్టలు చొప్పున గరిష్టంగా ఒక్కొక రైతుకు 40బుట్టలు వరకు రాయతీ పైన ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కావలసిన రైతులు వచ్చేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ మరియు వన్‌బి లేదా ల్యాండ్ పాసుబుక్ జిరాక్స్ రెండు తీసుకురావాలని రైతు లందరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిణి. సంతోషి కుమారి కోరారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



## శ్రీబోయకొండలో రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30**

ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండగంగమ్మ దేవస్థానంలో శుక్రవారంలో కబిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితులు వేద మంత్రాలతో అమ్మవారి ప్రత్యేక అలంకరణ చేసి విశిష్ట అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్మాణాన్ని కార్య నిర్వాహణాధికారి ఉపకమే షనర్ జె ఏకాంబరం ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చే భక్తులకు ప్రతిశుక్రవారం అన్నదానం చేయడం. ఆనవాయితీగా వస్తుంది, ప్రతి వారము అమ్మవారిచే కోరికలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహిస్తున్నారని ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు విరాళాలు ఇవ్వదల చిన వాళ్లు పరిపాలన భవనంలో సంప్రదించ వచ్చు అని ఇచ్చిన విరాళాలకు తగిన రసీదు పొందాలని ఈవో మరియు ఉపకమేషనర్ ఏకాంబరం తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం రోజు మే 30వ తేదీ తేదీ నుంచి పూర్వం తీర్థం బాటిల్లో అందిస్తున్న ప్రదేశం అంటే అమ్మవారి మూలస్థానం ఎదురుగుండా ఉండేది కొన్ని అనువారే కారణాలవల్లమార్చినారు ఇప్పుడు యధావిధిగా అమ్మవారి మూలస్థానం ఎదురుగుండా కౌంటర్ ఏర్పా టు చేయడం జరిగిందని ఒక బాటల్ ధర 20 రూపాయలు చెల్లించి తగిన టోకెన్ తీసు కొని బాటిల్ తీసుకునే వెసులుబాటు భక్తులకు ఏర్పాటు చేశామని దీనికి భక్తులు సహక రించ వలసిందిగా ఈవో మరియు ఉప కమిషనర్ జె ఏకాంబరం ఓ ప్రకటనలో మీడియా ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు. అన్నదానానికి వచ్చిన భక్తులకు ఈవో జె ఏకాంబరం దగ్గరుండి భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగింది.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:**

వెదురుకుప్పం ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం పచ్చికాపల్లం హౌసింగ్ లేఅవుట్‌లో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ వేడుకకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం గృహ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారురాలిని అభినందిం చడం జరిగింది. హౌసింగ్ లేఅవుట్‌లో వివిధ దశల్లో ఉన్న ఇళ్లని నిర్మాణాలని పరిశీలించి, మిగిలిన అందరు గృహ నిర్మాణ లబ్ధిదారులు కూడా త్వరితగతిన తదుపరి దశల గృహనిర్మాణాలు పూర్తి చేయవల సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి భవాని, ఇంజినీ రింగ్ అసిస్టెంట్ సింధూజ, సంక్షేమ మరియు విద్యా సహాయ కులు సుదర్శన్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ పురం 32వ మహాభారత ఉత్సవాలు ప్రారంభం

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:**

ఎస్ ఆర్ పురం మండలం ఎస్ ఆర్ పురం శ్రీద్రౌపతి సమేత ధర్మరాజుల వారి ఆలయం వద్ద 32వ మహా భారత ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమైంది శుక్రవారం ఉదయం ఎస్ఆర్ పురం మహాభారత యజ్ఞం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీ ద్రౌపతి సమేత ధర్మ భీమా అర్జున నకుల సహదేవులకు పూజలు నిర్వహించి, అనంతరం ధ్వజారోహణం గణపతిపూజ యజ్ఞ పూజలు నిర్వహించారు. 30వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం డాక్టర్ విజయ కుమారి వారిచే హరి కథ నిర్వహిస్తారు అలాగే జూన్ 6వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారిచే రాత్రి వీధి నాటకం నిర్వహిస్తారు. అని ఆలయధర్మ కర్త వేణు నాయుడు కార్యనిర్వకులు ఎత్తి రాజుల నాయుడు తెలిపారు. ధ్వజారోహణం ఉభయదారులుగా భారతి సుబ్రహ్మణ్యం నాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, బ్రహ్మయ్య నాయుడు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి చౌక దుకాణాల్లో రేషన్ బియ్యం పంపిణీ

**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 30:**



పులిచెర్ల మండలంలోని చౌక దుకాణాల్లో జూన్ ఒకటవ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తారని తాసిల్దార్ జయసింహ తెలిపారు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాలలో కార్డుదారులు సరుకులు తీసుకోవ చ్చునని అన్నారు 65 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేస్తారని రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించిందని తెలి పారు. చౌక దుకాణం డీలర్లు జూన్ 1వ తేదీ ఆదివారం పండు వాతావరణంలో సరుకుల పంపిణీ ప్రారంభించాలని తహశీల్దార్ జయసింహ అన్నారు.

## శ్రీకాళహస్తి వార్త సీనియర్ పాత్రికేయులు

### మెహెర్ కుమార్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:**

శ్రీకాళహస్తి వార్త సీనియర్ పాత్రికేయులు మెహర్ కుమార్ మరణించి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి శాసన సభ్యుల బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.25 వేలు నగదు ఆర్థిక సహాయం చేసారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్య క్షుడు జి. విజయకుమార్ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు సంతాపం తెలియజేశారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

## రెస్కో ఎండికి విన్నవించిన వినియోగదారులు








**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 30:**

రెస్కోలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వినియో గదారులు విన్నవించారు. రెస్కో ఎండి సోమ శేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్ తదితరులు,ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భ ంగా వినియోగదారులు ఈ సూచన చేసినట్టు సమాచారం. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలతో రెస్కో యాజమాన్యం సమస్యలపై చర్చించి అనుకూల మైన నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావంవ్యక్తం చేశారు. రెస్కోపరిపాలనలో తమదైన మార్కు చూపించి కొంత కాలం ఇక్కడ పనిచేసిన టువంటి అధికారులకు మాత్రమే సిబ్బంది, ఉద్యోగుల సమస్యలు స్పష్టంగా తెలిసి ఉంటాయి కనుక వీటిపై పరిష్కరించే అవకాశం కూడా ఈ అధికారులకు ఉంటుందనే అభిప్రాయం వినియోగదారులు వ్యక్త పరిచారు. అలాగే నూతన ఎండిగా ఎస్పీ డీసీఎల్ నుంచి అధికారి ఎండిగా రానున్నట్లు విశ్వసినియంగా తెలిసింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కరించాలని కోరారు.

# స్పోర్ట్స్

# ఇంగ్లండ్ పర్యటనలో తొలి ఇన్నింగ్స్‌లోనే సత్తా చాటిన కరుణ్ నాయర్

దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి ఎట్టకేలకు భారత జట్టులో చోటు సంపాదించిన కరుణ్ నాయర్.. ఇంగ్లండ్ పర్యటనలో తన తొలి ఇన్నింగ్స్‌లోనే సత్తా చాటాడు. ఇంగ్లండ్ లయన్స్, భారత్-ఏ మధ్య ఇవాళ (మే 30) ప్రారంభమైన తొలి నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ అర్ధ సెంచరీతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన కరుణ్ 85 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత-ఏ జట్టు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. భారత జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ 8 పరుగులకే ఔటయ్యాడు. ఆతర్వాత మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ కరుణ్ నాయర్‌తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో జైస్వాల్ కూడా 24 పరుగుల వద్ద ఔటయ్యాడు. జైస్వాల్ ఔటయ్యాక ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యతను కరుణ్ నాయర్ తీసుకున్నాడు. కరుణ్.. సర్ఫరాజ్ సహకారంతో అద్భుతంగా బ్యాటింగ్ చేసి భారత జట్టును గౌరవప్రదమైన స్కోర్ దిశగా తీసుకెళ్తున్నాడు. 44 ఓవర్ల అనంతరం భారత జట్టు స్కోర్ 158/2గా ఉంది. కరుణ్ 66, సర్ఫరాజ్ 48 పరుగుల వద్ద క్రీజ్‌లో ఉన్నారు.

కాగా, కరుణ్ నాయర్‌కు ఇంగ్లండ్‌లో మంచి ట్రాక్ రికార్డు



ఉంది. గతంలో ఇక్కడ కౌంటీలు ఆడిన కరుణ్.. 21 ఇన్నింగ్స్‌ల్లో ఓ డబుల్ సెంచరీ, ఓ సెంచరీ, 7 అర్ధ సెంచరీల సాయంతో 1025 పరుగులు చేశాడు.

2024 అక్టోబర్ నుంచి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కరుణ్ స్కోర్లు..

66లి (ప్రస్తుత మ్యాచ్), 135, 86, 6, 45, 29, 122, 105, 3, 4, 39, 123, 85

ఇదిలా ఉంటే, 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడాడు. ఈ లీగ్‌లో తన తొలి మ్యాచ్‌లోనే కరుణ్ ఆకట్టుకున్నాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్ (40 బంతుల్లో 89బీ 12 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆడాడు.

ఈ మ్యాచ్ మినహా కరుణ్ ఈ సీజన్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయినా దేశవాళీ క్రికెట్‌లో ట్రాక్ రికార్డు కారణంగా కరుణ్‌కు ఇంగ్లండ్ టూర్‌కు పిలుపు అందింది. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లకు, ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్ మ్యాచ్‌లకు కరుణ్ ఎంపికయ్యాడు.

గతేడాది కాలంగా భారత క్రికెట్ సర్కిల్స్‌లో కరుణ్ పేరు మార్మోగిపోతుంది. ఈ మధ్యకాలంలో అతను ఫార్మాట్లకతీతంగా చెలరేగిపోతున్నాడు.

ఈ ఏడాది విజయ్ హజారే వన్డే టోర్నీలో 9 మ్యాచ్‌లు ఆడి నమ్మశక్యంకాని సగటుతో (389.50) 779 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉన్నాయి.

ఈ ఏడాది రంజీ ట్రోఫీలోనూ కరుణ్ అదే జోష్‌ను కొనసాగించాడు. 16 ఇన్నింగ్స్‌ల్లో 57.33 సగటున 4 సెంచరీల సాయంతో 860 పరుగులు చేసి విదర్భ జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలక పాత్ర పోషించాడు.

కరుణ్ అరివీర భయంకరమైన ఫామ్ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలోనూ కొనసాగింది. ఈ టోర్నీలో కరుణ్ 6 ఇన్నింగ్స్‌ల్లో 177.08 స్ట్రయిక్‌రేట్‌తో 42.50 సగటున 255 పరుగులు చేశాడు. ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## ఇంగ్లండ్ ఓపెనర్ల విధ్వంసకర శతకాలు

వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టుతో ఇవాళ (మే 30) జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ ఓపెనర్లు ట్యామీ బేమౌంట్, యామీ జోన్స్ చెలరేగిపోయారు. ఈ ఇద్దరూ విధ్వంసకర శతకాలతో విరుచుకుపడ్డారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 222 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పింది. బేమౌంట్ 107 (104 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు), యామీ జోన్స్ 122 పరుగులు (121 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) చేసి ఔటయ్యారు. 41 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 262/3గా ఉంది. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (8), సోఫియా డంక్లీ (6) క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తుంది. కాగా, మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌ల కోసం వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో టీ20 సిరీస్ ఇదివరకే ముగియగా.. వన్డే సిరీస్ ఇవాళ ప్రారంభమైంది. టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసిన ఇంగ్లండ్.. వన్డే సిరీస్‌ను కూడా అదే తరహాలో ముగించాలని భావిస్తుంది. మే 30, జూన్ 4, 7 తేదీల్లో మూడు వన్డేలు వేర్వేరు వేదికల్లో జరుగనున్నాయి.



## ఐపీఎల్ ఫైనల్‌లో విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడతాడు: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ -2025 సీజన్‌లో భాగంగా.. పంజాబ్ కింగ్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుల మధ్య గురువారం క్వాలిఫయర్-1 మ్యాచ్ జరిగింది. ఏకపక్షంగా సాగిన ఈ లో స్కోరింగ్ గేమ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో బెంగళూరు విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన మొదటి జట్టుగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 14.1 ఓవర్లలో కేవలం 101 పరుగులకే ఆలౌటైంది. తర్వాత ఛేదన ప్రారంభించిన ఆర్సీబీ 10 ఓవర్లకు 2 వికెట్లు నష్టపోయి 106 పరుగులు చేసింది. కానీ ఈ మ్యాచ్‌లో కోహ్లీ తన బ్యాట్‌తో (12) విఫలమయ్యాడు. ఇది అభిమానులను కాస్త నిరాశపరిచింది. అయితే ఆర్సీబీ మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ మాత్రం విరాట్‌కు మద్దతుగా నిలిచాడు. ఫైనల్స్‌లో ఈ ఛేజ్ మాస్టర్ తప్పకుండా కీలక ఇన్నింగ్స్ ఆడతాడని జోస్యం చెప్పాడు. అలాగే ఆర్సీబీ తప్పకుండా ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశాడు. 'విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో పెద్దగా పరుగులు చేయలేకపోయాడు. అయినా ఇబ్బందేమీ లేదు. అతడు కచ్చితంగా ఫైనల్ మ్యాచ్‌లో కీలకమైన ఇన్నింగ్స్ ఆడతాడు. ఈ విషయంలో నాకు ఎటువంటి అనుమానమూ లేదు. అతడు ఆడుతుంటే చూడ్డానికి నేనెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఆర్సీబీ జట్టు గురించి కూడా అతడు తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'నాకు తెలిసి 2011లో ఐపీఎల్ టైటిల్ గెలిచేందుకు అద్భుతమైన అవకాశం ఉండేది. అలాగే అందరూ 2016 సీజన్ గురించి కూడా మాట్లాడుతున్నారు. కానీ గతాన్ని మరిచిపోవాలి. ప్రస్తుతం ఆర్సీబీ ఎక్కడ ఉంది. 2025లో ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్‌ను కైవసం చేసుకునేందుకు చాలా చేరువలో ఉంది. జూన్ 3న జరగనున్న తుదిపోరులో ఆర్సీబీ తప్పకుండా విజయం సాధిస్తుంది. ప్రపంచస్థాయి ఆటగాడైన జోష్ హేజిల్‌వుడ్ రాకతో ఆర్సీబీ బౌలింగ్ యూనిట్ బలంగా మారింది. అతడు మాకు కీలకమైన ఆటగాడు. అలాగే భువనేశ్వర్ కుమార్ కూడా చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు' అని డివిలియర్స్ విశ్లేషించాడు.